లబ్ధిదారుడికి ఎల్ఓసీ పత్రాన్ని అందిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఎల్ ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి, జనవరి 29 : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన వి.మల్లేశ్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50లక్షల ఎల్ఓసీని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మర్రి నర్సింహారెడ్డి ఉన్నారు.

కళా పునర్వి యూనిట్‌ను సందర్శించిన యూకే పర్యాటకులు

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచ ఖ్యాతి

- యూకే పర్యాటకుల ప్రశంస

భూదాన్‌పోచంపల్లి, జనవరి 29 : పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని యూకే దేశానికి చెందిన పర్యాటకులు జాన్ రాబర్ట్ అన్నారు. భారత పర్యటనలో భాగంగా సోమవారం భూదాన్‌పోచంపల్లిలోని కళ పునర్వి యూనిట్, టూరిజం సెంటర్‌ను సందర్శించారు. టై అండ్ డై ఇక్కత్ పట్టుచీరలను పరిశీలించి, తయారీ గురించి తెలుసుకున్నారు. పట్టు చీరలపై డిజైన్లు, నాణ్యత పరిశీలించి కళా నైపుణ్యం అద్భుతంగా ఉందని కొనియాడారు. హైదరాబాద్‌లో జరిగిన క్రికెట్ మ్యాచ్ చూడడానికి వచ్చామని వారు తెలిపారు. వారి వెంట సాయిని భరత్ ఉన్నారు.

కూచిపుడిలో పాలడుగు చిన్నారి ప్రతిభ

మోత్కూరు, జనవరి 29 : మండలంలోని పాలడుగుకు చెందిన చిన్నారి గొర్ల సితార కూచిపుడి నృత్యంలో ప్రతిభ కనబర్చింది. ఇటీవల హైదరాబాద్‌ల బిర్లా ఆడిటోరియంలో తాండవ కృష్ణ భారతీయ నృత్యోత్సవంలో సితార పాల్గొని ఉత్తమ బహుమతితో పాటు ప్రశాంసా పత్రాన్ని అందుకుంది. చిన్నతనంలో కూచిపుడిలో రాణిస్తున్న సితారను సర్పంచు మరిపెల్లి యాదయ్య, ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, గ్రామస్తులు అభినందించారు.

వనపర్తి అడిషనల్ ఎస్పీ రాందాస్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రాన్ని అందుకుంటున్న సితార

తాసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

ఎన్నికల హామీలను అమలు చేయాలి : సీపీఎం

మోత్కూరు, జనవరి 29 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం తాసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. పేదలకు 125 గజాల ఇళ్ల స్థలం, రూ.5లక్షలను ఇంటి నిర్మాణం కోసం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములమ్మ, అంజయ్య, అనసూర్య, సావిత్రి పాల్గొన్నారు.

గంజాయి వినియోగదారుల్లో పరివర్తన తేవాలి

- సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

కోదాడ టౌన్, జనవరి 29 : గంజాయి వినియోగదారులను గుర్తించి వారిలో పరివర్తన తీసుకు రావాలని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. సోమవారం కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో డివిజన్ స్థాయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ల నందు నమోదైన గంజాయి కేసులపై సమీక్ష చేసి, కేసుల దర్యాప్తులో ప్రణాళిక పాటించాలన్నారు. అన్ని విషయాలను రికార్డు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తులో మెళకువలు, సూచనలు అందించారు. యువత డ్రగ్స్ వినియోగించి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని సూచించారు. సమావేశంలో సీఐలు రాము, వీరరాఘవులు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేటలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, జనవరి 29 : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట, నిధానపల్లి, కొత్తగూడెం గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసూకుంటూ అర్హులకు సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. అనంతరం సర్పంచులు, వార్డుసభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్, సర్పంచ్‌లు గోదాసు శిరీషాపృథ్వీరాజ్, గుత్తా నర్సింహారెడ్డి, చిల్లర కైలాసం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎండీ రేహాన్, వనం హర్షిని, మడూరి జ్యోతి, గోగు పద్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, నాయకులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మందడి ప్రభాకర్‌రెడ్డి, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, మందడి ఉదయ్ రెడ్డి, బత్తుల కృష్ణయ్య, మధుబాబు, వెంకటేశం, అక్రం, జమీరోద్దిన్ పాల్గొన్నారు.

వెల్లంకిలో కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న ఎంపీపీ జ్యోతి

కూరెళ్లకు సన్మానం

రామన్నపేట, జనవరి 29 : మండలంలోని వెల్లంకిలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్యను సోమవారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరెళ్ల తన ఇంటిని 2లక్షల పుస్తకాలతో గ్రంథాలయంగా మార్చడంతో పాటు ఆయన చేస్తున్న సాహితీ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డును అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీశ్, గాదె పారిజాత, నాయకులు ఈసం ప్రభాకర్‌రెడ్డి, నకిరేకంటి అశోక్, ఎడ్ల రాంచంద్రారెడ్డి, గంజి బాలమణి పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

చౌటుప్పల్ రూరల్, జనవరి 29 : మండలంలోని మందళ్లగూడెం, తూర్పుగూడెం, ఎల్లగిరి ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఆర్థిక సాయం

మేళ్లచెర్వు, జనవరి 29 : మండలంలోని కందిబండ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పులి రాజుకు జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం, మందులను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోపి, సోషల్ వర్కర్ మంద రవి, వీహెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలక నాగేశ్వర్‌రావుతో, సభ్యులు గోపి, వీరయ్య, రాములు, ధనమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న సర్పంచ్‌లు

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- సర్పంచ్‌ల ధర్నా

చౌటుప్పల్, జనవరి 29 : గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు సర్పంచ్‌లను పర్సన్ ఇన్‌చార్జిలుగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం మండలాల్లోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సోమవారం ధర్నా చేపట్టారు. బిల్లులు విడుదల చేయకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పోలీసులు సంఘటన స్థలానికి చెరుకొని నచ్చజెప్పడంతో సమస్య సద్దుమణిగింది. కార్యక్రమంలో సర్పంచ్‌లు మునగాల ప్రభాకర్‌రెడ్డి, సుర్వి యాదయ్యగౌడ్, కాయితీ రమేశ్‌గౌడ్, బాతరాజు సత్యం, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, యాదగిరి, రామకృష్ణ, చంద్రకళ, లావణ్య, రాణి, వాకిటి భూలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన

సిరిపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

రామన్నపేట, జనవరి 29 : మండలంలోని సిరిపురంలో సోమవారం రైతులకు అయిల్‌ఫాం సాగుపై అయిల్ ఫెడ్ రాష్ట్ర టెక్నికల్ అడ్వయిజర్ రాజశేఖర్‌రెడ్డి అవగాహన కల్పించారు. రైతులు తీసుకోవాల్సి జాగ్రత్తలు, ఎరువుల వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, మేక అశోక్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కట్ట నారయణరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డివైడర్‌పై నిలిచిన బస్సు

త్రుటిలో తప్పిన ప్రమాదం

- డివైడర్‌పైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

ఆలేరు, జనవరి 29 : ఆర్టీసీ బస్సు డివైడర్ పైకి దూసుకెళ్లిన ఘటన ఆలేరు సోమవారం జరిగింది. ఆలేరు మండలం కందిగడ్డతండా శివారులో హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్తున్న జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి డివైడర్‌పై దూసుకుపోయింది. ఆ సమయంలో బస్సులో 40మంది ప్రయాణికులు ఉన్నారు. ఎవరికీ ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

బహుమతులు అందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌రెడ్డి

విద్యార్థులకు బహుమతుల అందజేత

రాజాపేట, జనవరి 29 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సోమవారం స్పెల్ విజార్డ్, డ్రామా మండల స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల చెందిన విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించి ప్రతిభ కనబరిచారు. రాజాపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థి కొన్నె రిషిత ప్రథమ స్థానం, బేగంపేట పాఠశాల విద్యార్థిని నల్ల శ్రావణి ద్వితీయ స్థానం సాధించారు. డ్రామా విభాగంలో రాజాపేట జడ్పీ హైస్కూల్ ప్రథమ, కుర్రారం పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బూర్గు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాములు, జయంత, కరుణ, రమేశ్, కరుణకుమారి, వరలక్ష్మి, మధు, రాజయ్య పాల్గొన్నారు.

ఆటో-బైక్ ఢీ.. వ్యక్తి మృతి

అనంతగిరి, జనవరి 29 : ఆటో, బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని తమ్మర బండపాలెం వద్ద సోమవారం జరిగింది. ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం బొజ్జగూడెంతండాకు చెందిన ధరావత్ బాలాజీ (53) పొలం పనులపై తన టీవీఎస్ వాహనంపై కోదాడ వచ్చి వెళ్తుండగా తమ్మర వద్ద ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్తున్న ఆటో అదుపుప్పతి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాలాజీ అక్కడికక్కడే మృతి చెందాడు.

గీత కార్మికుడికి గాయాలు

గరిడేపల్లి, జనవరి 29 : తాటిచెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికుడు గాయపడ్డ ఘటన మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనంతు చిన్న భిక్షాలు రోజు మాదిరిగానే సోమవారం సాయంత్రం కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడ్డాడు. దాంతో అతడి కాళ్లు విరుగగా దవాఖానకు తరలించారు.

డీపీఎంఎస్ పాడిగింపు

- హెచ్ఎండీఏ పరిధిలో మరో 2 నెలలు అందుబాటులో..
- భవన నిర్మాణ అనుమతులకు టీఎస్ బీపాస్‌తోపాటు డీపీఎంఎస్ విధానం
- గ్రామ పంచాయతీల్లో డీపీఎంఎస్ ద్వారానే దరఖాస్తులు

సిటీబ్యూరో, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : భవన నిర్మాణ అనుమతుల్లో ఒకే విధానాన్ని అమలు చేసేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి మినహాయిస్తే గ్రేటర్ చుట్టూ ఉన్న 7 జిల్లాల పరిధి అంతా హెచ్ఎండీఏలోకి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణాల కోసం కొత్తగా తీసుకువచ్చిన టీఎస్ బీపాస్ రాష్ట్ర మంతా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. ముఖ్యంగా హెచ్ఎండీఏ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో టీఎస్ బీపాస్‌ను అమలు చేస్తుండగా, గ్రామ పంచాయతీల్లో మాత్రం గతంలో హెచ్ఎండీఏ ప్రారంభించిన డీపీఎంఎస్ (డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం) విధానంలోనే అనుమతులు జారీ చేస్తున్నారు. డీపీఎంఎస్ విధానంలో అనుమతుల జారీ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ముఖ్యంగా ఒక దరఖాస్తు చేస్తే వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకు నెలల తరబడి సమయం పడుతున్నది. అదే టీఎస్ బీపాస్ విధానంలో అయితే అన్ని ఆన్‌లైన్‌లోనే ఆయా శాఖల నుంచే అనుమతులు వస్తాయి. ఈ విధానం ఎంతో పారదర్శకంగా ఉండడంతో హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణ అనుమతులకు టీఎస్ బీ పాస్‌ను మాత్రమే అమలు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే గతేడాది డిసెంబర్ నాటికే డీపీఎంఎస్‌ను పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ పరిధి కిందకు తీసుకువచ్చేలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ రూపొందించాలని నిర్ణయించినా, ఇంకా ఆ పని పూర్తి కాలేదు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కొంత సమయం కావాలని అడిగారు. సోమవారం హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలి అధ్యక్షతన ఇద్దరు ప్లానింగ్ డైరెక్టర్లు, 4 ప్లానింగ్ ఆఫీసర్స్‌తో పాటు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ రూపొందించే ఐటీ నిపుణులతో ప్రత్యేకంగా చర్చించారు. 2 నుంచి 3 నెలల వ్యవధిలో డీపీఎంఎస్‌ను పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ పరిధిలోకి తీసుకువచ్చేలా సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను రూపొందిస్తామని ఐటీ నిపుణుల పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే హెచ్ఎండీఏ పరిధిలోని గ్రామాల ప్రజల సౌకర్యం కోసం డీపీఎంఎస్‌ను 2-3నెలల పాటు కొనసాగించాలని, ఫిబ్రవరి 5న మరోసారి సమావేశమవ్వాలని నిర్ణయించారు.

హెచ్ఎండీఏ పరిధిలో 40 మున్సిపాలిటీలు.. 719 గ్రామాలు

గ్రేటర్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డు లోపల, బయట హెచ్ఎండీఏ పరిధిలోని 40 మున్సిపాలిటీలు ఉండగా, గ్రామాలు 719 వరకు ఉన్నాయి. ముఖ్యంగా ఔటర్ రింగు రోడ్డు లోపల సైతం హెచ్ఎండీఏ పరిధిలో కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ భారీ ఎత్తున రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతున్నాయి. భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం వస్తుండడంతో అక్రమ కట్టడాలు గణనీయంగా పెరుగుతున్నాయి. గ్రామ పంచాయతీలకు జీ ప్లస్ 2 వరకే అనుమతి ఇచ్చే అవకాశం ఉండడంతో దాన్ని తీసుకొని కొందరు 3,4,5 అంతస్తులతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన హెచ్ఎండీఏ పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్‌ను గ్రామాల్లో అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే హెచ్ఎండీఏ పరిధిలో పూర్తి స్థాయిలో టీఎస్ బీపాస్ ద్వారానే అనుమతులు ఇచ్చేందుకు వీలుగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించే పనిని ఐటీ కన్సల్టెన్సీలకు అప్పగించింది.

31న సూర్యాపేటలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

- సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

త్యాగరాజ ఆరాధనోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్

బొడ్రాయిబజార్, జనవరి 29 : సుధా బ్యాంక్ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 5 గంటలకు త్యాగరాజ ఆరాధానోత్సవాలు నిర్వహించనున్నట్లు సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేశ్ తెలిపారు. సోమవారం బ్యాంక్ ఆవరణలో ఆరాధనోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కళాకారులతో పాటు సూర్యాపేట మారుతి విద్యానికేతన్ విద్యార్థులచే కళా ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయని, అన్నమాచార్య భవన వాహిని ట్రస్ట్ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ శోభారాజును సన్మానించనున్నట్లు వెల్లడించారు. ఆరాధనోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కళాభిమానులు, ఖాతాదారులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు పొనుగోటి నిర్మల, కమ్లేకర్ శంకర్‌లాల్, కక్కిరేణి చంద్రశేఖర్, ఏపూరి శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై విద్యార్థులు పట్టు సాధించాలి : ఎంఈఓ

పెన్‌పహాడ్ : విద్యార్థులకు ప్రసంశ పత్రాలు అందజేస్తున్న ఎంఈఓ రవి

పెన్‌పహాడ్, జనవరి 29 : నేటి పోటీ ప్రపంచంలో అనుకున్న లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఈఎల్‌టీఏ స్పెల్ విజర్డ్, నాటక పోటీల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణశ్రీ, కృష్ణప్రసాద్, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లిష్‌పై మండల స్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా కాంపిటేషన్ పోటీలను నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ కేటగిరిలో స్పెల్ విజార్డ్ గోరెంట్ల విద్యార్థి అంగిరేకుల శివతేజ, డ్రామా కాంపిటేషన్‌లో చిననేమిల విద్యార్థి బృందం, కేజీబీవీ నుంచి స్పెల్ విజార్డ్‌కు పూజిత, డ్రామా కాంపిటేషన్‌కు కేజీబీవీ విద్యార్థినుల బృందం జిల్లా స్థాయికి ఎంపికైంది.

అర్వపల్లి : మండల స్థాయి స్పెల్ విజార్డ్ పోటీల్లో తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించింది. ఉపాధ్యాయుడు వర్దెల్లి కృష్ణయ్య విద్యార్థిని రూ.వెయ్యి నగదు బహుమతి అందజేశారు.

ప్రజా సేవ తప్పా ఎక్కడా రూపాయి ఆశించలేదు

- బీసీకి చైర్మన్ పదవి ఇస్తే కట్టుబడి ఉండేవాళ్లం
- కౌన్సిలర్ పావనీకృపాకర్

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్

బొడ్రాయిబజార్, జనవరి 29 : తన సొంత డబ్బులు రూ.5 కోట్లతో పట్టణ వ్యాప్తంగా ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు, ఏనాడు ఎవరిని రూపాయి కూడా ఆశించలేదని సూర్యాపేట 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనీకృపాకర్ అన్నారు. అగ్రవర్ణాలకు చెందిన నిఖిల దిలీప్‌రెడ్డికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామనడంతో దళిత మహిళను ఆ స్థానం నుంచి దింపకుండా ఉండేందుకే తాను అసమ్మతికి మద్దతు తెలుపలేదన్నారు. సోమవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. తాను డబ్బులకు అమ్ముడుపోయి అవిశ్వాసానికి మద్దతు పలుకలేదన్నారు. అసమ్మతి కౌన్సిలర్లు తన ఇంటిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. వారికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. అవిశ్వాసానికి ముందు బీఎస్పీ కౌన్సిలర్లు తన వద్దకు రాగా బీసీ బిడ్డగా చైర్మన్ అవకాశం తనకు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. అందుకు వారు ప్రస్తుత చైర్మన్‌ను దింపి సమావేశం ఏర్పాటు చేసుకుని నిర్ణయం తీసుకుందామని చెప్పడంతో తాను సంతకం చేసినట్లు చెప్పారు. తర్వాత వాళ్లు కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుకుని కొండపల్లి నిఖిలాదిలీప్‌రెడ్డిని చైర్మన్ అన్నారని, వైస్ చైర్మన్ కాంగ్రెస్ నుంచి ఇస్తారని తెలిసింది. ఈ విషయమై బీఎస్పీ నాయకులతో మాట్లాడగా కాలయాపన చేసినట్లు వెల్లడించారు. బీసీకి చైర్మన్ ఇస్తే తాను కట్టుబడి ఉండేవాడినని, అలా కాకుండా అగ్ర వర్ణాలకు చెందిన వారికి పదవి ఇస్తామనడంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్సీఓ అరుణకుమారి

పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

- ఆర్సీఓ అరుణకుమారి

నడిగూడెం, జనవరి 29 : పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్సీఓ అరుణకుమారి అన్నారు. సోమవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. మైక్రో షెడ్యూల్, టీచింగ్ డైరీలు తదితర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ వసంత, రేణుక పాల్గొన్నారు.

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న హసన్ జానీ

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో కోదాడ వాసికి డాక్టరేట్

కోదాడ టౌన్, జనవరి 29 : మండలంలోని ఎర్రవరం గ్రామానికి చెందిన ఎస్‌కే హసన్ జానీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో డాక్టరేట్ అందుకున్నాడు. ప్రొఫెసర్ వైరవ సుందరం పర్యవేక్షణలో తమిళనాడులోని కరైకుడి అలగప్ప యూనివర్సిటీ నుంచి ఎఫెక్ట్ ఆఫ్ ఎరోబిక్ సర్క్యూట్ ట్రైనింగ్ అండ్ సస్పెన్షన్ ట్రైనింగ్ సెలెక్టెడ్ ఫర్ఫామెన్స్ పారామీటర్ ఆఫ్ ది సీనియర్ అథ్లెట్ అనే అంశంపై చేసిన పరిశోదనకు గాను డాక్టరేట్ లభించింది. సోమవారం జరిగిన వర్సిటీ కాన్వకేషన్ కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి చేతుల మీదుగా జానీ డాక్టరేట్ అందుకున్నాడు.